ఇన్‌చార్జి తహసీల్దార్‌తో ఇక్కట్లు

- అత్యవసర సేవలకు ఆటంకం
- పాతంగల్‌కు రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని మండల ప్రజల వినతి

పాతంగల్‌లోని తహసీల్ కార్యాలయం

పాతంగల్, జనవరి 16: ఇన్‌చార్జి తహసీల్దార్‌తో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాతంగల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జంగంపెల్లి మల్లయ్య ఇటీవల దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. దీంతో రుద్రూర్ డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సురేందర్‌నాయక్‌కు పాతంగల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలను అప్పగించారు. ఆయన ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాలతో చేపడుతున్న సర్వే పనుల్లో బిజీగా ఉన్నారు. పాతంగల్‌కు సరిగా రావడం లేదని, దీంతో అత్యవసర పనులకు ఆటంకం ఏర్పడుతున్నదని మండల ప్రజలు వాపోతున్నారు. పలు ధ్రువీకరణ పత్రాలు సకాలంలో జారీ కావడం లేదని అంటున్నారు. భూముల కొనుగోళ్లు చేసిన వారికి రిజిస్ట్రేషన్‌లు కావడం లేదు. పలువురు రైతులు గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చి తహసీల్దార్ లేకపోవడంతో వెనుదిరుగుతున్నారు. కులం, ఆదాయం తదితర ధ్రువపత్రాలు సకాలంలో రావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. తక్షణమే రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్, జడ్పీ మాజీ చైర్మన్లు దాదన్నగారి విఠల్‌రావు, దఫేదార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

హత్యకు దారితీసిన వివాహేతర సంబంధం

వివరాలు వెల్లడిస్తున్న సీఐ

- నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన సీఐ శ్రీధర్‌రెడ్డి

బాల్కొండ, జనవరి 16: మెండోరా మండలంలోని బుస్సాపూర్‌లో రెండు రోజుల క్రితం జరిగిన దిలీప్‌శర్మ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 14న వెలుగు చూసిన యువకుడి హత్య కేసు వివరాలను గురువారం బాల్కొండ సర్కిల్ ఆఫీస్‌లో సీఐ వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన దిలీప్‌శర్మ పదేండ్ల క్రితం మెండోరా మండలం బుస్సాపూర్‌కు వచ్చి స్థిరపడ్డాడు. అదే గ్రామంలోని పవన్ క్లినిక్‌లో పదేండ్ల నుంచి కంపౌండర్‌గా పనిచేస్తున్నాడు. క్లినిక్ వెనక భాగంలో కుటుంబంతో కలిసి అద్దెకు ఉంటున్నాడు. దిలీప్‌శర్మకు ఇదే గ్రామానికి చెందిన శ్రీకర్‌తో గతంలో పరిచయం ఏర్పడింది. వీరు ఇద్దరూ కలిసి తరుచూ మద్యం తాగేవారు. శ్రీకర్ మెండోరాలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అదే స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్న అక్షయతో శ్రీకర్‌కు పరిచయం ఉన్నది. శ్రీకర్ ద్వారా దిలీప్‌శర్మకు అక్షయ పరిచయం అయ్యింది.

ఆమెతో చనువు పెరిగింది. అప్పుడప్పుడు శారీరకంగా కలిసే వారు. అక్షయను మరిచిపోవాలని లేదంటే చంపుతానని దిలీప్‌శర్మ శ్రీకర్‌ను తరుచూ బెదిరించేవాడు. దిలీప్‌శర్మ తనను చంపుతానని గతంలో బెదిరించిన మాటలను మనసులో పెట్టుకున్న శ్రీకర్ ఆయనను ఎలాగైనా హతమార్చాలని అక్షయతో కలిసి పథకం వేశాడు. ఈ క్రమంలో 13న దిలీప్ భార్య సాగరిక సంక్రాంతికి తన సొంత గ్రామమైన బడాపూర్‌కు ఇద్దరు పిల్లలతో వెళ్లింది. ఇదే అదనుగా భావించిన దిలీప్‌శర్మ రాత్రి అక్షయను తీసుకుని తన గదికి రావాలని శ్రీకర్‌ను కోరాడు. ఆమెతో శారీరకంగా కలిసిన తర్వాత ముగ్గురూ నిద్రపోయారు. గాఢనిద్రలో ఉన్న దిలీప్‌శర్మ తలపై శ్రీకర్, అక్షయ సిమెంట్ ఇటుకతో మోది తాళం వేసి పరారయ్యారు. ఆధారాలు సేకరించిన పోలీసులు ఇద్దరు నిందితులను గురువారం బుస్సాపూర్‌లో పట్టుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. కేసును చేధించిన బాల్కొండ, మెండోరా ఎస్సైలు నరేశ్, నారాయణ, సిబ్బందిని సీఐ అభినందించారు.

ఘన్‌పూర్‌లో ముగ్గులు వేస్తున్న పిల్లలు

భీమ్‌గల్‌లో ముగ్గులు వేస్తున్న యువతులు

మహిళలకు ముగ్గుల పోటీలు

డిచ్‌పల్లి/భీమ్‌గల్,జనవరి 16: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పీహోడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలతోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకన్న, టీయూసీఐ జిల్లా నాయకుడు మురళి, నాయకులు కిషన్, శ్రీనివాస్, గంగాధర్, మోహన్, లలిత, వీడీసీ సభ్యులు గంగాధర్, సుదర్శన్, తిరుపతి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్‌లో పట్టణ యోగా కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యోగా కమిటీ సభ్యులు పర్స అనంతరావు, జేజే నర్సయ్య, రమేశ్, శివకుమార్, శ్రీనివాస్, భూపాల్, సురేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ల హల్‌చల్

మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ

భిక్కనూరు, జనవరి 16 : మండలంలోని జంగంపల్లి గ్రామ శివారు తలమడ్ల రోడ్డు పై చైన్‌స్నాచర్లు హల్‌చల్ చేశారు. ఓ మహిళ మెడలోనుంచి బంగారు గొలుసును తెంపుకొని పారిపోయారని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. రామారెడ్డికి చెందిన మణెమ్మ గురువారం రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలోని ఆమె బంధువుల ఇంటికి వచ్చింది. తన కుమారుడితో కలిసి ద్విచక్రవాహనంపై తిరిగి వెళ్తుండగా జంగంపల్లి గ్రామ శివారులో ఇద్దరు గుర్తుతెలియని దుండగులు వారిని వెంబడించారు. బైక్‌పై వచ్చిన దుండగులు అడ్రస్ అడుగుతున్నట్లు మాటల్లోకి దింపి మణెమ్మ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును తెంపుకొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అనుమానితులుగా భావిస్తూ సీపీ టీవీ ఫుటేజీలను విడుదల చేశారు.

విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న తహసీల్దార్ శశిభూషణ్

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

బోధన్ రూరల్, జనవరి 16: సాలూర మండల కేంద్రంలో వారం రోజుల నుంచి అల్లె జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. విజేతగా నిలిచిన సాలూర గ్రామానికి చెందిన చత్రపతి టీమ్‌కు తహసీల్దార్ శశిభూషణ్ బహుమతులను అందజేశారు. బోధన్ మండలం కల్దుర్కి గ్రామానికి చెందిన జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.22,222, రన్నర్ జట్టుకు రూ.11,111 బహుమతి, కప్పు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఇత్తెపు శంకర్, అల్లె రమేశ్, కేజీ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

మినిమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డును పునఃనియమించాలి

మాట్లాడుతున్న టీయూసీఐ బాధ్యుడు

ఖలీల్‌వాడి, జనవరి 16: రాష్ట్ర ప్రభుత్వం మినిమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డును పునః నియమించాలని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, కె.సూర్యం డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా కార్యవర్గ సమావేశం కోటగల్లీలోని శ్రామిక భవన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసంఘటిత రంగాలైన ఆటో, మోటరు, హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కనీస వేత నం, సామాజిక భద్రత, పని గంటల తగ్గింపు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు నరేందర్, ముత్తెన్న, సుధాకర్, రాజేశ్వర్, వెంకన్న, మల్లేశ్, రవి, కిషన్, సత్తెక్క, లక్ష్మణ్, మురళి, లక్ష్మణ్, సాయారెడ్డి, కిరణ్, అశోక్ పాల్గొన్నారు.

పసుపు బోర్డు విధివిధానాలను ప్రకటించాలి

వేల్పూర్ జనవరి 16: జిల్లాలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు విధివిధానాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని బీఆర్ఎస్ రైతు విభాగం జిల్లా నాయకుడు మహిపాల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పోరాటాల ఫలితంగా పసుపు బోర్డు ఏర్పాటైందన్నారు. ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో పసుపు రైతులు అధికంగా ఉన్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని బోర్డును ఈ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో పసుపు పరిశ్రమల ఏర్పాటుకు వేల్పూర్ ఎక్స్ రోడ్డులో అప్పటి ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసిందన్నారు. ఇదే ప్రాంతంలో పసుపు పరిశ్రమను ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

విజయవంతం చేయాలి

శక్కర్‌నగర్, జనవరి 16: మహబూబాబాద్ జిల్లాలో ఈనెల 19న నిర్వహించనున్న తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెండో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు మల్లేశ్ కోరారు. గురువారం బోధన్ పట్టణంలోని పాన్‌గల్లీలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టే కార్యాచరణపై ఈ మహాసభల్లో చర్చిస్తారని ఆయన అన్నారు. సభకు కార్మికులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి.సీతారాం, బుర్రోల్ల గంగారాం, కొండల్‌వాడీ గంగామణి, టి.లాలయ్య, బి.పోశవ్వ, చిన్న గంగవ్వ, డి.సావిత్రి, బాయవ్వ, పోచవ్వ, లక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కారుపై నేతన్నల పోరుబాట

- 20న కలెక్టరేట్ల ముట్టడి
- 25న భారీ బహిరంగ సమావేశం
- సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగింపు
- నేత కార్మికుల సంఘం స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చేనేత సమస్యలు పరిష్కారం కోసం నేత కార్మికులు కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని నేత కార్మిక సంఘాల నాయకులు కూరపాటి రమేశ్, వీ శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 20న జిల్లా కలెక్టరేట్ల ముట్టడించి, ధర్నా తదితర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశలవారీగా జరగనున్న పోరాటంలో భాగంగా వచ్చే నెల 25న భారీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

చేనేత కార్మికుల డిమాండ్లు

- చేనేత వస్త్ర పరిశ్రమ కార్మికుల కోసం ఉపాధి, సంక్షేమ, అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి.
- అభివృద్ధి బోర్డులకు రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.
- ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల పెట్టుబడి సాయం అందించాలి.
- కాంగ్రెస్ సర్కారు నిలిపివేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలి.
- ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి.
- చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలి.
- చేనేత సహకార సంఘాలు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి.
- నూలు రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలి.
- ఇల్లులేని చేనేత కార్మికులకు హౌస్‌తో పాటు వర్క్‌షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలి.
- టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలి.
- అందుకోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

నిజామాబాద్ బల్దియా ఎదుట ధర్నా చేస్తున్న మెప్మా ఆర్పీలు

వేతనాలు చెల్లించాలని మెప్మా ఆర్పీల ధర్నా

కంఠేశ్వర్, జనవరి 16: వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట మెప్మా ఆర్పీలు ధర్నాకు దిగారు. ఆర్నెల్ల వేతనాలు విడుదల కాగా, ఐదు నెలలవి చెల్లించి, ఇంకో నెల వేతనం నిలిపి వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఇప్పటిదాకా అన్ని సర్వేల్లో పాల్గొన్నామని, అనారోగ్య కారణాలతో కొంత మంది గైర్హాజరైతే వేతనాలు ఆపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దీనిపై మెప్మా పీడీ రాజేందర్‌ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారిని సంజాయిషీ ఇవ్వాలని కోరామని చెప్పారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎజాజ్ ఖాన్

రేషన్‌కార్డు సర్వే అడ్డగింత

- జాబితాలో తమ పేర్లు లేవని గ్రామస్తుల నిరసన
- వెరిఫికేషన్ ప్రక్రియను బహిష్కరించిన తండావాసులు

కుంటాల, జనవరి 16 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం దౌనెల్లిలో గురువారం రేషన్ కార్డు సర్వే చేస్తున్న ప్రభుత్వ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్నారు. దౌనెల్లి గ్రామ పంచాయతీలో దౌనెల్లి తండా, మహాదేవ తండా అనుబంధ గ్రామాలుగా ఉన్నాయి. ఈ తండాల్లో 1200కు పైగా జనాభా ఉండగా.. 100 మంది రేషన్‌కార్డుల కోసం అర్జీలు సమర్పించారు. దౌనెల్లికి 20, దౌనెల్లి తండాకు 22, గమ్మపూర్ తండాకు 5, మహాదేవ్ తండాకు నాలుగు కార్డులు మంజూరయ్యాయి. గురువారం రెవెన్యూ అధికారులు షార్ట్ లిస్టు అయిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయడానికి వెళ్లారు. 51 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే వెరిఫికేషన్ లిస్ట్‌లో ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీసి, వెరిఫికేషన్ ప్రక్రియను అడ్డుకున్నారు. అర్హులందరికీ కార్డులివ్వకుండా కొందరికే ఎలా ఇస్తారని మండిపడ్డారు. తహసీల్దార్ ఎజాజ్‌ఖాన్ వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా వారు అర్జీని సమర్పించారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం
1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068.
ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

ఫారం నెం.63
(రూల్ 148(1) మూడండి)
గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)
కంపెనీల చట్టం, 1956 విషయంలో
మరియు
పయనీర్ అల్లాయ్ కాస్టింగ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో
C.P. నం. 171/2011
తమ క్లెయింను నిరూపించుటకు క్రెడిటార్లకు (కార్మికులతో సహా)
నోటీస్ ప్రకటన

పైన తెలిపిన కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క క్రెడిటార్లకు (కార్మికులతో సహా) తెలియజేయునదేమనగా కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 530 క్రింద ప్రాధాన్యం ఇచ్చుటకు వారి సంబంధిత పేర్లు, చిరునామాలు మరియు డెట్ లేదా క్లెయిం మరియు ఏదేని ఇటిటిల్ వివరాలతో నిర్ణీత ఫారంలో సదరు డెట్ లేదా క్లెయింను నిరూపించు అఫిడవిట్‌తో, 17 ఫిబ్రవరి 2025న లేదా ఆలోగా అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, 1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068 వద్ద బట్వాడా లేదా సదరు తేదీలోగా అతనికి చేరువిధంగా అఫీషియల్ లిక్విడేటర్‌కు పోస్ట్ ద్వారా పంపించి పైన తెలిపిన కంపెనీపై వారి సంబంధిత డెట్స్ లేదా క్లెయింలను రుజువులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క అఫీషియల్ లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. ఎవరేని క్రెడిటార్ పైన తెలిపిన విధంగా పరిమిత కాల వ్యవధిలోగా అతని/ఆమె/వారి అఫిడవిట్ రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే అతని/ఆమె/వారి డెట్ రుజువు ముందు లేదా సందర్భాన్ని బట్టి సదరు పంపిణీ నుండి డివిడెండ్ పంపిణీ ప్రయోజనం నుండి మినహాయించబడును.

అఫీషియల్ లిక్విడేటర్ నుండి వ్రాతపూర్వకంగా నోటీస్ ద్వారా అతని/ఆమె/వారి రుజువును పంపిన ఎవరేని క్రెడిటార్ (కార్మికులతో సహా) స్వయంగా లేదా అతని/ఆమె/వారి అడ్వకేట్ ద్వారా సదరు నోటీస్‌లో తెలిపిన సదరు సమయం మరియు ప్రదేశం వద్ద సదరు డెట్ లేదా క్లెయిం విచారణకు హాజరు కావలెను మరియు అతని/ఆమె/వారి డెట్ లేదా క్లెయింకు అవసరమైన తదుపరి సాక్ష్యాలను దాఖలు చేయవలెను.

తేది: 13 జనవరి 2025

సం/-
(U.K.సాహూ, ICLS)
అఫీషియల్ లిక్విడేటర్,
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం,
హైదరాబాద్

గమనిక: నోటరీ చేయబడిన రూ.20/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై కంపెనీల (కోర్ట్) రూల్స్, 1959 లోని రూల్ 151, 152 మరియు ఇతర వర్తించు రూల్స్ క్రింద మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా సందర్భాన్ని బట్టి ఫారం నెం.66 లేదా ఫారం నెం.67లో క్లెయింను దాఖలు చేయవలెను.

మూడు యూనివర్సిటీల పీహెచ్‌డీ కోర్సులపై యూజీసీ నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రమాణాలకు అనుగుణంగా లేని పీహెచ్‌డీ డిగ్రీల కోర్సులను నిర్వహిస్తున్న రాజస్థాన్‌లోని మూడు విశ్వవిద్యాలయాలపై యూజీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయా యూనివర్సిటీల పీహెచ్‌డీ డిగ్రీల ప్రోగ్రాములపై అయిదేండ్లపాటు నిషేధం విధించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపింది. చురులోని ఓపీజేఎస్, అల్వార్‌లోని సన్‌రైజ్, ఝున్‌ఝునూలోని సింఘానియా యూనివర్సిటీలు ఆఫర్ చేసే పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో చేరొద్దని.. అవి చెల్లవని హెచ్చరించింది.

90 కోట్లు దాటనున్న ఇంటర్నెట్ యూజర్లు

న్యూఢిల్లీ: ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 2025లో 90 కోట్లు దాటే అవకాశం ఉందని 'ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్, 2024' అంచనా వేసింది. 2024లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 88.6 కోట్లకు పెరిగింది. డిజిటల్ కంటెంట్ కోసం ఇండిక్ భాషల వినియోగం వృద్ధి చెందడంతో ఇంటర్నెట్ యూజర్లు 90 కోట్లు దాటిపోయే అవకాశం ఉందని అంచనావేసింది. ఇంటర్నెట్ యూజర్లలో 55 శాతం గ్రామీణ ప్రాంతాలవారే. వీరి సంఖ్య 48.8 కోట్లు.

కుంభమేళాపై స్టీవ్ జాబ్స్ లేఖకు రికార్డు ధర

న్యూఢిల్లీ: 'యాపిల్' సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ పందొమ్మిదేళ్ల వయసులో కుంభమేళాపై రాసిన లేఖ వేలంలో రూ.4.32 కోట్లు పలికింది. భారతలో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే కుంభ మేళాకు తాను వెళ్లాలనుకుంటున్నానని దీనిలో రాశారు. 'శాంతి స్టీవ్ జాబ్స్' అని సంతకం చేశారు. స్టీవ్ అప్పట్లో ఉత్తరాఖండ్‌లోని నీమ్ కరోలీబాబా ఆశ్రమంలో ఏడు నెలలు గడిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత, 'నేను గుండు చేయించుకున్నాను. భారతీయ కాటన్ వస్త్రాలను ధరించాను. చర్మం చాకొలెట్ బ్రౌన్-రెడ్ రంగులోకి మారింది' అని రాశారు. జాబ్స్ మరణించినప్పటికీ, ఆయన సతీమణి లారెన్ మహా కుంభ మేళాకు హాజరయ్యారు. ఆమె పేరును 'కమల'గా మార్చుకున్నారు. స్వామి కైలాసానంద గిరి వద్ద ఆధ్యాత్మిక సాధన చేస్తున్నారు.

RELOADED VERSION FROM TODAY IN THEATRES
మల్టిప్లెక్స్ టికెట్ ధర : ~~295~~/- 150/-, ~~350~~/- 200/-
సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్క్వైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
AMB ఎఎంఆర్ - మౌలాలి

పివిఆర్‌యస్2 - వరంగల్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్వనెక్లిస్ మాల్ ఎ/సి - కవాడిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP